www.vishalabharati.com
epaper:vishalabharati.com
బుధవారం, హైదరాబాద్
18 అక్టోబర్ 2023

విశాల భారతి
GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక



## మీ బిడ్డగా వస్తున్న ఆదరించండి

ఏడో రోజుకు చేరిన గడపగడపకు కాంగ్రెస్ పార్టీ యాత్ర.
మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్

3



## కారు దిగిన కార్పొరేటర్లు

- హఫీజ్ పేట్,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్లు పూజిత జగదీశ్వర్ గౌడ్
- కాంగ్రెస్ పార్టీలో చేరిన పూజిత జగదీశ్వర్ గౌడ్ దంపతులు

2



## ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికే మా మద్దతు

రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని పటాన్ చెరు పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం ఏకగ్రీవ తీర్మానం చేసింది.

2



## వెయ్యి కిలోల గంజాయి లభ్యం

శాసనసభ ఎన్నికల దృష్ట్యా బొల్లారం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌లో తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక పేరుతో నాలుగు వ్యక్తులు పట్టుబడ్డారు.

3



# మీ నవరత్నాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

## మా ప్రజా మేనిఫెస్టోతో గుబులు..కొత్త నాటకం మొదలు

- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిపై ధ్వజమెత్తిన నీలం మధు ముదిరాజ్
- ఆశీర్వదించి గెలిపించండి.. నియోజకవర్గ రూపురేఖలు మారుస్తా
- గుమ్మడిదల మండల కేంద్రంలో రెండో రోజు కొనసాగిన పాదయాత్ర

**పటాన్ చెరు-విశాలభారతి**

తొమ్మిదేళ్ల పాలనలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి గుర్తు రాని నవరత్నాలు ఇప్పుడు నవరత్నాలు మేనిఫెస్టో పేరుతో కొత్త డ్రామా మొదలు పెట్టారని ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు నీలం మధు ముదిరాజ్ అన్నారు. రెండవ రోజు "మీ కొడుకు మీ గుమ్మంలో" పాదయాత్రలో భాగంగా గుమ్మడిదల మండల కేంద్రంలో నీలం మధు పాదయాత్ర కొనసాగింది.

ఈ సందర్భంగా ఆయా కాలనీల ప్రజలు నీలం మధు ముదిరాజ్ కు ఘన స్వాగతం పలికి తమ బిడ్డలా ఆదరించారు. గ్రామాలలో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలు నీలం మధు దృష్టికి తీసుకుని వచ్చారు. ఆత్మగౌరవం కోసం చేస్తున్న ఈ పోరాటంలో కుటుంబ సభ్యునిగా ఆదరించి గెలిపించాలని కోరారు. పాదయాత్రలో స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత రెండు పర్యాయాలు పటాన్ చెరు ఎమ్మెల్యేగా పని చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి నియోజకవర్గానికి చేసిందేంటో చెప్పాలని ప్రశ్నించారు. నవరత్నాల పేరుతో మేనిఫెస్టో రిలీజ్ చేసి ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నాడని ధ్వజమెత్తారు. తాము ప్రవేశపెట్టిన ప్రజా మేనిఫెస్టోతో గుబులు మొదలైందని, దీంతో నవరత్నాలు ప్రకటించాడని విమర్శించారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి బూటకపు మాటలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని చెప్పారు. తొమ్మిదేళ్లగా పదవి అహంకారంతో క్రింది స్థాయి నాయకులను, ప్రజలను అవమానించిన తీరును నియోజకవర్గ ప్రజలు మర్చిపోలేదని, ఈ ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పి ఇంటికి పరిమితం చేయడానికి ప్రజలు సిద్ధమయ్యారని తెలిపారు. తాము చేపడుతున్న ఆత్మగౌరవ పోరాటానికి చేపట్టిన పాదయాత్రకు సర్వ మతాల ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని, ప్రజలంతా స్వచ్ఛందంగా తనకు మద్దతిస్త తమ కన్నబిడ్డగా ఆదరిస్తున్నారని సంతోషం వ్యక్తం





చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




# అలకలు, మెలికలు వద్దు

- కంటోన్మెంట్‌లో ఎవరి వార్డులో వారే పనిచేయండి
- అందరూ సాయన్న ఫ్యామిలీకి అండగా ఉండాలి
- లాస్య నందిత ను గెలిపించి కేసీఆర్‌కు గిఫ్ట్ ఇద్దాం
- జనరల్ బాడీ మీటింగ్‌లో మంత్రి శ్రీనివాస్‌యాదవ్

**కంటోన్మెంట్, విశాల భారతి:** సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో కు ప్రజలు బ్రహ్మ రథం పడతారని, ముచ్చటగా మూడో సారి బీఆర్ఎస్ విజయం ఖాయమని తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం జనరల్ బాడీ మీటింగ్ బాలంరాయిలో ఉన్న లీ రాయల్ ప్యాలెస్ లో ఏర్పాటు చేయగా, మంత్రి తలసాని శ్రీనివాస్

..మిగతా |2| లో



# మల్కాజిగిరిలో బీఆర్ఎస్ జెండా ఎగురవెయ్యడం ఖాయం

- సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్
- ఎంబిసీ కార్పొరేషన్ నందికంటి శ్రీధర్
- మర్రి రాజశేఖర్ రెడ్డి

**అల్వాల్, విశాలభారతి:** 133వ డివిజన్ లోని మచ్చ బొల్లారంలో కౌకూర్ కు చెందిన వివిధ పార్టీల నాయకులు నందికంటి శ్రీధర్ మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ గూటికి చేరారు. కెసిఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో మల్కాజ్గిరి నియోజకవర్గంలో నుంచ మర్రి రాజశేఖర్ రెడ్డి గులాబీ జెండా ఎగరటం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డోలు రమేష్, కన్న గౌడ్, రాజు యాదవ్ లక్ష్మణ్ యాదవ్ తిరుపతయ్య వెంకటేష్ యాదవ్ సతీష్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అలకలు, మెలికలు వద్దు

- కంటోన్మెంట్‌లో ఎవరి వార్డులో వారే పనిచేయండి
- అందరూ సాయన్న ఫ్యామిలీకి అండగా ఉండాలి
- లాస్య నందిత ను గెలిపించి కేసీఆర్‌కు గిఫ్ట్ ఇద్దాం
- జనరల్ బాడీ మీటింగ్‌లో మంత్రి శ్రీనివాస్‌యాదవ్




**కంటోన్మెంట్, విశాల భారతి:** సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోకు ప్రజలు బ్రహ్మరథం పడతారని, ముచ్చటగా మూడో సారి బీఆర్ఎస్ విజయం ఖాయమని తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం జనరల్ బాడీ మీటింగ్ బాలంరాయిలో ఉన్న లీ రాయల్ ప్యాలెస్ లో ఏర్పాటు చేయగా, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'కంటోన్మెంట్ గడ్డ బీఆఎస్ అడ్డా' అంటూ గతంలో చేసిన వ్యాఖ్యలు స్థానిక బీఆర్ఎస్ నేతల్లో జోష్ నింపాయి. బోర్డు పరిధిలో ఉన్నా మాజీ ఉపాధ్యక్షుడు బోర్డు సభ్యుడు బోయిన్‌పల్లి మార్కెట్ చైర్మన్లు, కమిటీ, అలయ కమిటీలు, గ్రంధాలయ కమిటీలు వివిధ హోదాలో ఉన్న నేతలు ఏకమై రేపటి ఎన్నికల్లో అభ్యర్థి లాస్య నందిత గెలుపునకు పాటుపడాలని సూచించారు. అంతర్గత విభేదాలు పక్కన పెట్టి, కలిసికట్టుగా పనిచేస్తే అద్భుత ఫలితం ఉంటుందని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో గతం లో జాతీయ ప్రాంతీయ పార్టీ లు పాలించినా.. అభివృద్ధి మాత్రం శూన్యం. కాగా 2014 జూన్ 2 తెలంగాణ సాధించుకున్న తర్వాత... ఉద్యమ పార్టీ, రాజకీయా పార్టీగా మారి గత 55ఏండ్లలో లో జరగని అభివృద్ధిని కేవలం 10ఏండ్ల లోనే కంటోన్మెంట్ ఎస్సీ రిజర్వుడ్ ప్రాంతాన్ని అభివృద్ధి దిశలో పరుగులు పెట్టించారు. మాజీ ఎమ్మెల్యే సాయన్న అంటే సీఎం కేసీఆర్‌కు ఎంతో ఆప్తుడు. ఆయన పై ఉన్న ప్రేమ గౌరవం తోనే...అభ్యర్థి వయసు లో చిన్నదైనా లాస్య నందిదకు అనుభవం లేకున్నా బీ ఫారం ఇచ్చారు.

**భవిష్యత్ కార్యాచరణ పై తలసాని 'దశ దిశ'**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం లో 2.5లక్షల ఓటర్లు ఉన్నారు. అలాగే బోర్డు పరిధిలో 8 వార్డ్ లు ఒక మొండా డివిజన్ కలిగి ఉంది. ఈ రోజు ఉదయం 10 గంటలకు 8 వ వార్డ్ రిసాల బజార్ నుంచి పాదయాత్ర మొదలవుతుందని.. ఏ వార్డ్ నాయకులు అదే ప్రాంతం లో ప్రచారం ముమ్మరం చేయాలని.. గులాబీ బాస్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు క్లుప్తంగా వివరించాలని,అదేవిదంగా దశల వారిగా అన్ని వార్డు ల్లో ప్రచారం లో నాయకులు నేతలు కార్యకర్తలతో పాటుముఖ్యం గా బేవరిజెస్ చైర్మన్ గజ్జల నాగేష్ కి బాధ్యతలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు.

### బోర్డు పరిధిలో అంతర్గత వర్గ పోరు.

**మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఒక వర్గానికి ప్రాధాన్యత ఇస్తూ, ఉద్యమ సమయం నుంచి నేటి వరకు ఆహర్నిశలు కష్టపడుతూ.. దివంగత నేత సాయన్న కుటుంబం లో ఒకరిగా నియోజకవర్గ ప్రజలకు ఎంతో సేవ చేసిన మాకు గుర్తింపు లేకపోవడంతో అసంతృప్తి తో రగిలిపోతున్నారు. ఇంచార్జి వ్యవహార శైలి ఇలా ఐతే భవిష్యత్తు లో కాలమే సమాధానం చెబుతుందని మనసు లో తిట్టుకుంటున్నారు. ఏక పక్ష నిర్ణయాలతో కొంత మందిని అక్కున చేర్చుకుని బాధ్యతలు అప్పచెప్పి మరికొందరిని విస్మరించడం సరైంది కాదని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమం లో భారాస అభ్యర్థి లాస్య నందిత, బేవెరెజెస్ చైర్మన్ గజ్జల నాగేష్, బోయినపల్లి మార్కెట్ చైర్ పర్సన్ రాగిరి హారిక ఆనంద్ బాబు, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జక్కుల మహేశ్వర్ రెడ్డి, విటలేశ్వ ఆలయ చైర్మన్ రాజు సింగ్,మాజీ బోర్డు సభ్యులు లోక నాథ్, పాండు యాదవ్, నళిని కిరణ్, అనిత ప్రభాకర్, ప్యారాసాని భాగ్యశ్రీ, మొండా మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, బోర్డు వార్డ్ అధ్యక్షులు నర్సింగ్ యాదవ్, తేజ్ పాల్, పెద్దల నర్సింహా, గోపి, నర్సింగ్ రావు,కిరణ్,కంటోన్మెంట్ జాగృతి మహిళా అధ్యక్షురాలు సరిత, కో ఆప్షన్ మెంబెర్ నర్సింగ్ ముదిరాజ్, బోయినపల్లి మాజీ చైర్మన్ కదీర్ వల్లి, ఏఎంసీ మాజీ చైర్మన్ టీ ఎన్ శ్రీనివాస్, కుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.**



# కారు దిగిన కార్పొరేటర్లు

- హఫీజ్ పేట్,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్లు పూజిత జగదీశ్వర్ గౌడ్
- కాంగ్రెస్ పార్టీలో చేరిన పూజిత జగదీశ్వర్ గౌడ్ దంపతులు
- కండువా కప్పి ఆహ్వానించిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** హఫీజ్ పేట్, మాదాపూర్ డివిజన్లకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు వి. పూజిత జగదీశ్వర్ గౌడ్ దంపతులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.ఈ మేరకు మంగళవారం ఉదయం కార్యకర్తలతో కలిసి జూబ్లీహిల్స్ లోని పెద్దమ్మ తల్లి దేవాలయానికి భారీ సంఖ్యలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు,అభిమానుల, అనుచరులతో భారీ ర్యాలీగా తరలి వెళ్ళి జగదీశ్వర్ గౌడ్ దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గాంధీభవన్ కు తరలివెల్లారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి జగదీశ్వర్ గౌడ్ పూజిత దంపతులకు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భగా జగదీశ్వర్ గౌడ్ దంపతుల రాకతో శేరి లింగంపల్లిలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదగబోతుందని రేవంత్ రెడ్డి అన్నారు.హైటెక్ నియోజకవర్గం ఇక హస్తగతం కానుందని జోస్యం చెప్పారు.



# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా కొనసాగుతున్న చేరికలు

- బిఅర్ఎస్ పార్టీకి పలు గ్రామాల సర్పంచ్ లు బై బై...
- నాయకులను సాదరంగా ఆహ్వానించిన వీర్లపల్లి శంకర్
- కొందుర్గు బడా నేతలంతా కాంగ్రెస్ వైపే...
- మరో రెండుమూడు రోజుల్లో మరికొంతమంది యువకుల చేరికలు

కొందుర్గు,విశాల భారతి: రాష్ట్రంలో బిఅర్ఎస్ ప్రభుత్వ నాయకుల ఆగడాలు రోజురోజుకు పెరిగి పోతున్న తరుణంలో అడ్డుకట్ట వేయడానికి కాంగ్రెస్ పార్టీ అధినేత రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పనిసరిగా ఏర్పాటు అవుతుందని వివిధ గ్రామాల సర్పంచ్ లు ,నేతలు మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ అనునిత్యం అందుబాటులో ఉంటానని ప్రతి ఒక్కరినీ కడుపులో పెట్టుకొని చూసుకుంటానని
గత రెండు శాసనసభ ఎన్నికల్లో కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఏ ఒక్క హామీని అమలుపరచలేదని అందుకే కెసిఆర్ ప్రభుత్వం పై విసుగు చెంది బిఆర్ఎస్ నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరుగుతున్నాయని, రాబోయే రోజుల్లో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రతి ఒక్క వర్గానికి న్యాయం చేస్తుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు పూర్తిగా రుణమాఫీ చేసిందని, భూములు పంచిందని, వ్యవసాయానికి సబ్సిడీ ఇచ్చిందని, ఆరోగ్యశ్రీ అమలు చేసిందని రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ గారు ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీస్ ని కచ్చితంగా అమలు జర్గుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,మల్లేష్ , జి బి క్రిష్ణ, బోరిగ నరేందర్,గోవర్దన్,ఆంజనేయులు, రవి, మహిళా నాయకులు, మరియు గ్రామ పెద్దలు కొత్తగా పార్టీలోకి చేరిన నాయకులు పాల్గొన్నారు.







# ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికే మా మద్దతు

**పటాన్ చెరు పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం ఏకగ్రీవ తీర్మానం**

**పటాన్ చెరువిశాలభారతి :** రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని పటాన్ చెరు పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ మేరకు సోమవారం పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి, ఏకగ్రీవ తీర్మానం కాపీని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో పటాన్ చెరు పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు ప్రతి ఎన్నికలో తన వెన్నంటే నిలవడం సంతోషకరంగా ఉందన్నారు. నాయి బ్రాహ్మణ కుటుంబాలు ఏకగ్రీవంగా తెలపడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ నాయకత్వంలో నాయి బ్రాహ్మణుల సంక్షేమం కోసం పెద్దపీట వేయడంతో పాటు, హెయిర్ సెలూన్లకు ప్రతినెలా ఉచితంగా 250 యూనిట్లు విద్యుత్ అందించడం జరుగుతుందని తెలిపారు. దీంతోపాటు బీసీ బందు పథకం ద్వారా అరువైన వారందరికీ స్వయం ఉపాధి కోసం ఎలాంటి షరతులు లేకుండా లక్ష రూపాయలు ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, గూడెం మధుసూదన్ రెడ్డి, నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షులు శ్యామ్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి వినోద్, నారాయణ, చంద్రయ్య, నర్సింగరావు, వెంకటేష్, నిరంజన్, దినేష్ కుమార్, విష్ణు, పద్మనాభం, శివ, తదితరులు పాల్గొన్నారు.



# దుర్గామాతకు 'అందెల' దంపతుల పూజలు

**మహేశ్వరం, విశాల భారతి:** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని నాదర్‌గుల్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రులు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్‌దంపతులు మంగళవారం దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, మంత్రి మహేశ్, బోయని జగన్ ముదిరాజ్, సంతోష్, మురళి మరియు గ్రామస్తులు, కమిటీ సభ్యులు, బీజేపీ మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.





# 'బీఆర్ఎస్' కు బై..'హస్తం'కు హాయ్

- కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ ముఖ్య నేతలు
- పార్టీలోకి ఆహ్వానించిన కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరువిశాలభారతి:** పటాన్ చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండలం రాంరెడ్డి బావి గ్రామానికి చెందిన పలువురు ముఖ్య నేతలు బీఆర్ఎస్ పార్టీకి బై చెప్పి..కాంగ్రెస్ పార్టీకి హాయ్ చెప్పారు. గ్రామ ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, కోఆప్షన్ మెంబర్ రవీందర్ రెడ్డి, వార్డు మెంబర్ శ్రీకాంత్ గౌడ్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ చంద్రారెడ్డి, నాయకులు డి.హర్షవర్ధన్ రెడ్డి, యాదిరెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మల్లారెడ్డి, నవీన్ రెడ్డి కాంగ్రెస్ తీర్థాన్ని పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ కండువాలు కప్పి వారిని పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలువబోతుందని, మహిపాల్ రెడ్డి అహంకారాన్ని ప్రజలు తమ ఓటుతో బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల్ ప్రెసిడెంట్ నర్సింగ్ రావు, ఎంపీటీసీలు నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, ట్రెజరర్ మహిపాల్ రెడ్డి, జనరల్ సెక్రటరీ బాలకృష్ణ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ దయాకర్ రెడ్డి, శంకర్, గ్రామ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి చంద్రారెడ్డి, యూత్ ప్రెసిడెంట్ రాజు, హరి వర్మ పాల్గొన్నారు.



# వెయ్యి కిలోల గంజాయి లభ్యం

**అల్వాల్,విశాలభారతి:** శాసనసభ ఎన్నికల దృష్ట్యా బొల్లారం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌లో తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక పేరుతో నాలుగు వ్యక్తులు పట్టుబడ్డారు. రాథోడ్,అహ్మద్ ఖాన్,దిగంబర్ రాము పవార్ మరియు, అజయ్ రామవతార్ చౌరాసియా @ అర్జున్ వద్ద నార్కోటిక్ డ్రగ్ అంటే గంజాయి. వారి వద్ద నుంచి రూ.3.5 కోట్ల విలువైన (1000) కేజీల గంజాయి 1డీసీఎం వ్యాన్, 1 కారు, 4సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. గంజాయి తరలిస్తున్న ఈ నలుగురు విజయనగర్ తండా, వల్లే పూర్ గ్రామం, ఔషధ్ తాలూకా, బీదర్ కర్ణాటక రాష్ట్రానికి చెందినవారీగా పోలీసులు గుర్తించారు. అనంతరం బొల్లారం పోలీసులు వారిపై కేసు నమోదు చేసి వారిని రిమాండ్ కు తరలించారు.

# బీఆర్ఎస్ పథకాల చూసి పార్టీలో చేరికలు

**ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి**



**విశాల భారతి, ఎల్బీనగర్ :** బీఆర్ఎస్‌సంక్షేమ పథకాలకు, కేసీఆర్‌పాలనాదక్షతను చూసి ఆకర్షితులైతున్నారని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం చంపాపేట్ డివిజన్ పరిధిలోని బైరామల్ గూడ దగ్గర ఉన్న సీతారామ నగర్ బస్తీకి చెందిన కరాటే యాదమ్మ , పలువురు మహిళలు, పురుషులు బీఆర్ఎస్‌లో చేరగా సుధీర్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్.బి.నగర్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం వారు చేస్తున్న అభివృద్ధి మరియు వారి విధివిధానాలు నచ్చి బీఆర్ఎస్ పార్టీలో చేరారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో సుధీర్ రెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ గారు విడుదల చేసిన మేనిఫెస్టో ప్రత్యర్థుల మైండ్ బ్లాక్ అయింది అని తెలిపారు. వారు విడుదల చేసిన మేనిఫెస్టో అన్ని వర్గాలవారికి సమన్యాయం చేసింది అని అన్నారు.కావున రాబోయే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించి కారు గుర్తుకే ఓటు వేసి అసెంబ్లీకి పంపాలని కోరారు. సీనియర్ నాయకులు గజ్జల మధుసూధనరెడ్డి,కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ నల్ల రఘుమారెడ్డి,సుంకోజు కృష్ణమాచారి,డివిజన్ అధ్యక్షులు రాజిరెడ్డి,మహిళా అధ్యక్షురాలు రోజా రెడ్డి మరియు నాయకులు అంజిరెడ్డి,సురేందర్ రెడ్డి,సత్యప్రకాశ్,శేఖర్ రెడ్డి,మల్లేష్ గౌడ్,జగదీష్ గౌడ్,వసంత,లక్ష్మీ మరియు పలువురు నాయకులు,బస్తీవాసులు పాల్గొన్నారు.

# 'బీఆర్ఎస్ నేత రాజిరెడ్డి మానవత్వం'



**తుర్కయంజాల్, విశాలభారతి:**
తుర్కయంజాల్ మున్సిపాలిటీ 22వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు గుండ్ల రాజిరెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. యంజాల్ చౌరస్తాలో సాగర్ రహదారిపై శ్రీనివాస జనరల్ స్టోర్స్ ముందు బైక్‌ను తుపాను వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. అలాగే తుపాను వాహనంలోని పలువురు గాయపడ్డారు. ప్రమాద సమయంలో అక్కడే ఉన్న రాజిరెడ్డి, సీపీఐ నాయకులు శివకుమార్, శ్రీకాంత్ హుటాహుటిన అంబులెన్స్‌కు రప్పించి, క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంతో సాగరహదారిపై ఇరువైపులా కిలోమీటర్ మేర ట్రాఫిక్ జాం అయింది. బీఆర్ఎస్, సీపీఐ నేతలు అక్కడే ఉండి ట్రాఫిక్ మొత్తం క్లియర్ చేశారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ ఉదయం, సాయంత్రం వేళల్లో సాగర్ రహదారిపై ట్రాఫిక్ రద్దీ పెరిగిపోయిందని, దీని వల్ల ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయన్నారు. తుర్కయంజాల్, మన్నెగూడ, ఇంజాపూర్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.

# శాసన సభ ఎన్నికల్లో సెక్టోరియల్ అధికారులు ప్రముఖపాత్ర పోషించాలి

**మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్**



**మేడ్చల్,విశాలభారతి:**తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో జిల్లా సెక్టోరియల్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని వారు బాధ్యతాయుతంగా ఉండి ప్రముఖ పాత్ర పోషించాల్సి ఉంటుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సెక్టోరియల్ అధికారులు, ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ...జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు చెందిన సెక్టోరియల్ అధికారులతో పాటు ప్రతి నియోజకవర్గానికి సంబంధించి పది మంది చొప్పున మాస్టర్ ట్రైనర్లను ఎంపిక చేసి వారికి ప్రిసైడింగ్ అధికారులు, అదనపు రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల విధులపై శిక్షణనివ్వడం జరిగిందని... గతంలో సైతం ప్రతి నియోజకవర్గానికి ఆరుగురు చొప్పున అధికారులకు శిక్షణనిచ్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. అలాగే ప్రస్తుతం సెక్టోరియల్ అధికారులు, ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై శిక్షణనిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని సెక్టోరియల్ అధికారులు ఎన్నికలకు సంబంధించి శిక్షణ పొందిన తర్వాత వారు జిల్లాలోని పోలింగ్ అధికారులు, అసిస్టెంట్ పోలింగ్ అధికారులకు శిక్షణనివ్వాల్సి ఉంటుందని దీనిని దృష్టిలో పెట్టుకొని అధికారులు ఎన్నికల ప్రవర్తన నియమావళిపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాల్సిందిగా తెలిపారు. జిల్లాలోని సెక్టోరియల్ అధికారులు శిక్షణలో తెలుసుకొన్న అంశాలను పోలింగ్ అధికారులు, అసిస్టెంట్ పోలింగ్ అధికారులకు శిక్షణనివ్వాల్సి ఉంటుందని... అందువల్ల శిక్షణ సమయంలో ఎన్నికల కమిషన్ గైడ్లైన్స్ తప్పకుండా పాటించాలన్నారు. జిల్లాలోని ప్రతి ఎన్నికల కేంద్రానికి సంబంధించి ఓటర్లు ఓటు వేసేందుకు వచ్చి వెళ్ళే దారితో పాటు... అవసరమైన సౌకర్యాలతో ఏర్పాట్లు చేయాల్సిందిగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అధికారులకు సూచించారు. దీనిపై సెక్టోరియల్ అధికారులు డ్రాఫ్ట్ తయారు చేసుకోవాలని... అలాగే ఏమైనా అనుమానాలు ఉంటే వెంటనే నివృత్తి చేసకోవాల్సిందిగా పేర్కొన్నారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు తమకు కేటాయించిన బాధ్యతలను తప్పకుండా పాటించాలని గౌతమ్ ఆదేశించారు. ఈ శిక్షణలో ఈవీఎమ్లపై కూడా అవగాహన కల్పించారు. జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి, జిల్లా ఎన్నికల శిక్షణ అధికారులు, జిల్లా బీసీ సంక్షేమాధికారి కేశూరామ్, జిల్లా సంక్షేమాధికారి కృష్ణారెడ్డి, జడ్పీ సీఈవో దేవసహాయం, జిల్లా స్థాయి ఎన్నికల శిక్షకులు తిరుమలేష్ పాల్గొన్నారు.





# మీ బిడ్డగా వస్తున్న ఆదరించండి

- ఏడో రోజుకు చేరిన గడపగడపకు కాంగ్రెస్ పార్టీ యాత్ర.
- మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రెష్ యాదవ్



**బోడుప్పల్ విశాలభారతి:** అందరి కష్టాలు తెలిసిన వాడిని మీ బాధలు తీర్చేందు మీ బిడ్డగా మీ ముందుకు వస్తున్న అశీర్వదించండని మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. మంగళవారం బోడుప్పల్ కార్పొరేషన్ అధ్యక్షుడు పొగుల నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని 7,8,9 డివిజన్లలో ఇంటింటికి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ నేను మీ బిడ్డగా వస్తున్న మీ కష్టాలలో అండగా ఉండేందు మీ వాడిగా వస్తున్న ఈ ఎన్నికలలో నన్ను అధరించండి మీ తల రాతలు మార్చేందు కృషి చేస్తానని అన్నాడు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కరదర్శి సరిత వెంకటేష్,తెలంగాణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కరదర్శి పొన్నం తరుణ్ గౌడ్,బోడుపల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ బొమ్మకు కళ్యాణ్,తోటకూర అజయ్ యాదవ్,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శిలు కొత్త ప్రభాకర్ గౌడ్,విశ్వం గుప్త,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, ఘట్కేసర్ మండల్ అధ్యక్షులు కర్రె రాజేష్,నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, జవహర్ నగర మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు సెకాంత్ యాదవ్,పోచారం మున్సిపాలిటీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మూడు చింతలపల్లి మండల్ అధ్యక్షులు నర్సింహా యాదవ్, సీనియర్ నాయుకులు నర్సింగ్ రావు గుప్త,బొమ్మక్ రమేష్,పోగుల వీర రెడ్డి,హరినాథ్ రెడ్డి,చింతల శ్రీనివాస్ రెడ్డి,వెంకటేష్ గుప్త,తోటకూర అశోక్ యాదవ్,హరినాథ్ రెడ్డి,జ్ఞానేశ్వర్,తోటకూర రాజు యాదవ్,శ్రీనివాస్ రెడ్డి, జెన్న రాజు,తోటకూర విజయ్ యాదవ్, పులకండ్ల శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోటకూర రాహుల్ యాదవ్,మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పుగల ప్రశాంత్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరప్ప,అమరేందర్ రెడ్డి,మేకల శ్రీనివాస్ గౌడ్,రాపోలు రామస్వామి, చీరాల జంగయ్య,బోడుప్పల్ కార్పొరేషన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అఫ్జల్,ఏ రాములు,మధు గౌడ్,లింగం గౌడ్,గణేష్,నాయక్,సురేష్,అరవింద్, యూత్ నాయకులు సిలివేరి విజయ్ ,శ్రవణ్ రెడ్డి,గడ్డం సాయి,జడిగే మహేష్, జడిగే వినోద్,భాస్కర్ రెడ్డి,చంద్ర రెడ్డి,వినయ్,అరుణ్,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

- కూకట్ పల్లిలోని జేఎన్టీయూలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, రిసెప్షన్ , టెంపరరీ స్ట్రాంగ్ రూమ్
- పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్



**మేడ్చల్, విశాలభారతి:** అన్ని పోలింగ్ కేంద్రాల్లో పూర్తి మౌలిక వసతులు కల్పించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఈ విషయంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం జిల్లా పరిధి జేఎన్టీయూలోని పోలింగ్ డిస్ట్రిబ్యూషన్,టెంపరరీ స్ట్రాంగ్ రూమ్, రిసెప్షన్ , రిటర్నింగ్ అధికారి కార్యాలయం పోలింగ్ కేంద్రాలనుఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు తప్పనిసరిగా కల్పించాలని, బూత్ లెవల్ అధికారుల సమన్వయంతో ర్యాంప్, మంచినీరు, విద్యుత్తు సౌకర్యం, ఫర్నీచర్, టాయిలెట్లు తప్పనిసరిగా ఉండేలా క్షేత్రస్థాయిలో పోలింగే కేంద్రాలను తనిఖీ చేసి వసతులు కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్కాస్టింగ్ కోసం సరైన విద్యుత్తు సౌకర్యం ఉండేలా చూడాలని, సూచించారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సమయంలో పోలింగ్కు ఎలాంటి అవాంతరాలు జరగకుండా ముందస్తుగానే అన్ని రకాల ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి శ్యామ్ప్రకాశ్, ఈఆర్వో రమేష్, ఎఈ ఆర్ ఓ లు ఆయా శాఖల అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.



# ఓటర్ల స్వేచ్ఛకు భరోసా కల్పించడానికి పోలీసుల కవాతు

**మేడ్చల్, విశాలభారతి:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకొవడానికి అనుకూల వాతావరణం నెలకొల్పడంలో రాజీ పడబోమని మేడ్చల్ ఏసిపి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ జాతీయ రహదారి మీదుగా కేఎల్ఆర్ వెంచర్ వరకు మేడ్చల్ జోన్ పోలీసు సిబ్బందితో కవాతు నిర్వహించారు. ఎన్నికల వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన పోలీసులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఐ నరసింహారెడ్డి, ఎస్సైలు, కానిస్టేబుల్స్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజా ఆశీర్వాద సభ స్థలం ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి

**మేడిపల్లి,విశాలభారతి:** ఈ నెల 18న మేడ్చల్ లో జరగబోయే ప్రజా ఆశీర్వాద సభ కార్యక్రమంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొనబోతున్న సందర్భంగా సభా స్థలంలో జరుగుతున్న ఏర్పాట్లను మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి, పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఇతర నాయకులు కలిసి పరిశీలించారు.



# జనసేన పార్టీకి రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ

- జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి రాజు నాయక్.
- జనసేన పార్టీలో చేరిన ఇప్పలపల్లి గ్రామస్థులు.

**షాద్ నగర్,విశాలభారతి:** షాద్ నగర్ నియోజకవర్గంలో జనసేన పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని, పవన్ కళ్యాణ్ సారధ్యంలో నడవడానికి యువత, మహిళలు ముందుకొస్తున్నారని జనసేన షాద్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి జరుపుల రాజునాయక్ అన్నారు. షాద్ నగర్ నియోజవర్గం కేశంపేట మండలం ఇప్పలపల్లి గ్రామంలో రాజు నాయక్ ఆధ్వర్యంలో యువకులు,మహిళలు భారీగా జనసేన పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు జనసేన పార్టీలో చేరడానికి ఉత్సాహం చూపిస్తున్నారని, నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేసి ఈ ఎన్నికలో జనసేన సత్తా చాటుతామని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి గడపకు తిరిగి జనసేన పార్టీ గురుంచి వివరిస్తామన్నారు. అనంతరం షాద్ నగర్ పట్టణం లోని ఆర్టీసీ కాలనిలో జనసేన పార్టీ సభ్యత్వ ఇన్సూరెన్స్ కిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.డి అష్రాఫ్, దాసరి శ్రీశైలం, కొర్ర శంకర్, అంగోత్ పవన్ నాయక్, గ్రామస్తులు అమర్, రమేష్, శ్రీనివాస్, శ్రీకాంత్, కార్తిక్, శేఖర్, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పైళ్ల నవీన్ రెడ్డికి ఓయూ డాక్టరేట్

**సికింద్రాబాద్,విశాలభారతి:** యాదాద్రి జిల్లా వలిగొండ మండలం, సుంకిశాల గ్రామానికి చెందిన పైళ్ల నవీన్ రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ను ప్రధానం చేశారు. రాంరెడ్డి, భారతమ్మ వ్యవసాయ కుటుంబానికి నుండి వచ్చిన నవీన్ రెడ్డి జాతీయ స్థాయిలో జరిగే సియస్ఐఆర్ పరీక్షలో ర్యాంకు సాధించి ఓయూలో రసాయన శాస్త్ర ప్రొ. కుతాటి భాస్కర్ ఆధ్వర్యంలో పరిశోదనలు చేశారు. ఇటీవల రసాయన శాస్త్రానికి చెందిన "స్పెక్ట్రోఫోటోమెట్రిక్ డిటెర్మినేషన్ ఆఫ్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్ బై యూసింగ్ ఫోలిన్ సియోకాల్టె, పొటాషియం పెర్మాంగనేట్ ఆక్సిడైజింగ్ రియేజెంట్స్" అనే అంశంపై ప్రయోగాత్మక పరిశీలనా గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి అందచేశారు. ఇతను చేసిన ప్రయోగాలు వివిధ జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితమైనవి. ఇతను చేసిన ప్రయోగాలు ఫార్మాస్యూటికల్ కంపెనీలలో డ్రగ్స్ యొక్క ప్యూరిటీ, క్వాంటిటీని



నిర్ణయించె ఖరీదైన పరికరాల స్థానంలో ఉపయోగించి తక్కువ ఖర్చుతో ఔషధాల యొక్క నాణ్యతను, క్వాంటిటీని కనుగొనవచ్చు. నవీన్ రెడ్డి ప్రస్తుతం మేడ్చల్ జిల్లాలో డిప్యూటీ తహసీల్దార్ గా విధులు నిర్వర్తిస్తూనే మరోవైపు డాక్టరేట్ సాధించడం పట్ల భార్య అనూష, కుటుంబసభ్యులు,అధ్యాపకులు, గ్రామస్థులు,సహా ఉద్యోగులు ,సిబ్బంది, ఆనందం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com




పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అపెక్స్ హాస్పిటల్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన పీడియాట్రిక్ యూనిట్ ను మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ ఏంపల్ల అనంతరెడ్డి, డాక్టర్ అశోక్ ప్రారంభించారు.



# బూటకపు హామీలతో ప్రజలను మోసం చేస్తున్నా కేసీఆర్

**కౌన్సిలర్ హంసకృష్ణ గౌడ్**

**మేడ్చల్ విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో కొద్ది రోజుల్లో కాబోయే మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాష్ట్రంలో నిత్య కళ్యాణం పచ్చ తోరణంల ఎన్నికలో గెలుపు కొరకు నోటికొచ్చిన అబద్దాలతో ప్రజలను మోసం చేస్తున్నాడని, కౌన్సిలర్ హంస కృష్ణ గౌడ్ అన్నారు. ఆయన అబద్ధాలకు గత రెండు ఎన్నికల్లో వృద్ధులే మొట్టమొదటి బాధిత వర్గంగా మిగిలిపోయారని వారికి 2014 లో ఇస్తానన్న విధంగా ఇవ్వాల్సిన పెన్షన్లను మంజూరు చేయకపోగా 2018 ఎన్నికల్లో అర్హతను 57 సంవత్సరాలకు తగ్గించి ఇస్తామన్న హామీ తుంగలో తొక్కి ప్రతి ఏడాది పెన్షన్ లబ్దిదారుల సంఖ్యను తగ్గిస్తున్న మాయల ఫకీరు కెసిఆర్ అని అన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమి కాయమని బిజెపి గుండ్ల పోచంపల్లి కౌన్సిలర్ హంస కృష్ణ గౌడ్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రతి ఒక్క వృద్ధులకు పెన్షన్లు అందుతాయి అన్నారు.



మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థిగా తోటకూర వజ్రేష్ యాదవ్ ని ప్రకటించిన సందర్భంగా...టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వజ్రేష్ యాదవ్ ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు వంగేటి ప్రభాకర్ రెడ్డి,కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడుకు ఓయూ విద్యార్థుల సంఘీభావం

- సీబీఎన్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల
- మానసికంగా దెబ్బతీసేందుకు అందరు ఒక్కటయ్యారు
- విద్యార్థి సంఘాలు



**సికింద్రాబాద్, విశాలభారతి:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం రాజమండ్రి జైల్లో క్షీణిస్తోన్న సందర్భంగా ఆయనకు వాతావరణం అనుకూలించకున్న మానసికంగా శారీరకంగా దెబ్బ తీసేందుకు కుట్రలు చేస్తున్నారని,వ్యవస్థను అడ్డం పెట్టుకొని నిర్బంధించలేరని CBN ఫ్యాన్స్ అసిసోయేషన్ జాతీయ అధ్యక్షుడు తలారి శ్రీనివాసరావు అన్నారు.మంగళవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట CBN ఫ్యాన్స్ రూపొందించిన కరపత్రాలు ఓయూ ఐక్య విద్యార్థి సంఘాల విద్యార్థులు ఆవిష్కరించారు. చంద్రబాబు నాయుడు అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు, ఓయూ పరిశోధన విద్యార్థి తలారి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నేతలు చంద్రబాబు నాయుడు కు మద్దతుతో పాటుగా సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పూర్తి స్థాయిలో నిర్దోషిగా బయటకు రావడం తథ్యం అని,ఎన్నో రోజులు అధికారంతో వ్యవస్థను మేనేజ్ చేయలేరు అన్నారు.జడ్ ప్లస్ భద్రత లో ఉన్న వ్యక్తి కి కనీస సౌకర్యాలు కల్పించక పోవడం కక్ష పూరిత చర్యలు కావా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్ జాతీయ అధ్యక్షుడు సోమ శేఖర్ మాదిగ, అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ,బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాండ్ల డా.రవి, బి ఎస్ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బొరెల్లి. సురేష్,టి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ మాదిగ, తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ చైర్మన్ చంద్ర శేఖర్,అధ్యక్షుడు వలిగొండ నరసింహ, సామాజిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ల.అజయ్, డి బి ఎస్ ఎ ఓయూ అధ్యక్షుడు ప్రశాంత్, తెలంగాణ జన సమితి యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఎర్ర.వీరన్న, వెంకటేష్, ఓయూ & టీఎస్ జేఏసీ పరిశోధన విద్యార్థులు డా.పల్లెర్ల సుధాకర్, గోపీ,టి. అంజి,జె. మహేష్, అజయ్, కరుణాకర్, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణాదేవి అలంకారంలో అమ్మవారు

**108 ప్రసాదములతో నివేదన**

**చిట్యాల, విశాల భారతి:** చిట్యాల పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శరన్నవ రాత్రి ఉత్సవాలని ప్రధాన అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆచార్యత్వంలో ఘనంగా నిర్వహించారు. అమ్మవారు కాషాయ రంగు వస్త్రంలో అన్నపూర్ణ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. 108 రకాల ప్రసాదములతో అమ్మవారికి నివేదన చేశారు. ఈ కార్యక్రమానికి మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నపూర్ణ దేవిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శీలా సత్యనారాయణ, అధికారి అంబటి నాగిరెడ్డి, డైరెక్టర్లు గంజి వెంకటేశం, పోకల అచ్చాలు, బుద్ధ విమల కృష్ణమూర్తి, సాయి రెడ్డి ప్రతాపరెడ్డి, జిట్టా శేఖర్, వరకాంతం నర్సిరెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.







# బీజేపీలో చేరిన బీఆర్ఎస్ లీడర్ ఓరుగంటి కిట్టు

**కోదాడ, విశాల భారతి:** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పార్టీ చేరికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేంద్ర సమక్షంలో కోదాడ బీఆర్ఎస్ నాయకులు, పల్లా రాజేశ్వర్ రెడ్డి అనుచరుడు ఓరుగంటి కిట్టు బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఓరుగంటి కిట్టు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా పల్లా రాజేశ్వర రెడ్డి మార్గదర్శకత్వంలో అనేక కార్యక్రమలలో పాల్గొనడం జరిగింది అన్నారు. కానీ ఎప్పటి కప్పుడు చెప్పిన దానికి చేసిన దానికి తేడా ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు, నియామకాలు, నీళ్లు అంటూ ఎప్పటికప్పుడు ప్రజలను మోసం చేస్తూనే ఉందన్నారు. మోసపూరిత వాగ్దానాలు చేస్తున్న టిఆర్ఎస్ పార్టీలో ఉండలేక రాజీ పడలేక టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మంగళ వారం బీజేపీ పెద్దల సమక్షంలో పార్టీ కార్యాలయంలో బిజెపి పార్టీలో చేరినట్లు తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు వారి స్వార్థ ప్రయోజనాల కోసం మాత్రమే పనిచేస్తున్నారని ప్రజా సంక్షేమం కోసం పనిచేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర రావు, చికోటి ప్రవీణ్, బిజెపి జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య, ఇరుకుళ్ళ చెన్నకేశవరావు, కోదాడ పట్టణ అధ్యక్షులు సాతులూరి హనుమంతరావు, కోదాడ రూరల్ అధ్యక్షులు, మునగాల, మోతె మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌పరిపాలనా విధానం నచ్చక పార్టీ మార్పు

**నేరేడుచర్ల, విశాల భారతి :** కెసిఆర్ పరిపాలనా విధానం నచ్చక, బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో పేదవారికి , అర్హులకు జరిగే అన్యాయాన్ని సహించలేక సబ్ కా సబ్ కా వికాస్ సబ్ కా విశ్వాస్ సబ్ కా ప్రయాస్ అనే మోదీ విధానం వారి దూర దృష్టి పరిపాలన దక్షత నచ్చి భారతీయ జనతా పార్టీలో అయితేనే అన్ని రంగాల వారికి జరుగుతుంది అని భవిష్యత్ తరాలకు భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా అందివచ్చుని చల్లా శ్రీలత రెడ్డి అన్నారు. అదేవిధంగా మహిళలకు కేంద్రం ఇస్తున్న సంక్షేమ పథకాలు అవకాశాలను చూసి బీజేపీ పార్టీలో చేరడం జరిగింది.ప్రజలకు కెసిఆర్ ప్రభుత్వం న్యాయం చేయడం లేదని బిఆర్ఎస్ పార్టీకి మరియు అన్ని పదవులకు రాజీనామా చేసిన నేరేడుచర్ల కౌన్సిలర్ మరియు వైస్ చైర్మన్ చల్ల శ్రీలతారెడ్డి ఈరోజు బిజెపి రాష్ట్ర నాయకత్వంలో జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి ఆధ్వర్యంలో ఈటెల రాజేందర్ చేతులమీదుగా బిజెపి కండువా కప్పుకోవడం జరిగింది వారితోపాటు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకేనేని వెంకటేశ్వరరావు రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి ఉన్నారు చల్ల శ్రీలతతో పాటు హుజూర్నగర్ నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి బిజెపి అభిమానులు మరియు టిఆర్ఎస్, కాంగ్రెస్ లకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బిజెపి కండువా కప్పుకున్నారు.